

భానుపుర

మన

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శుక్రవారం 23 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 1



గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని గోపాల నంద సరస్వతి మహారాజ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో గోరక్షకు ప్రముఖ్ అధ్యక్షుడు చింత వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 11న హైదరాబాద్ సచివాలయం ఎదురుగా నిర్వహించే భారీ బహిరంగ సభకు ఆర్యవైశ్యులు పదివేల మంది అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గోరక్షకు ప్రముఖ్ అధ్యక్షుడు చింత వెంకన్న కుమారుడు చింత సుమన్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు పట్టణ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహా సభ కోశాధికారి చల్లా



లక్ష్మీకాంత్, నాగవెల్లి ప్రభాకర్, తాళ్లపల్లి రామయ్య, తల్లాడ కృష్ణమూర్తి, బిక్కుమల్ల కృష్ణ, విజయకృష్ణ,పల్స సైదులు, మిట్టపల్లి రమేష్, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గురుదత్తసాయి వృద్ధాశ్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

-కొత్తగూడెంలో అన్నదానం, పండ్ల పంపిణీ

భానుపురి/మిర్యాలగూడ:





నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ యంపిటీసీ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో గ్రామంలోని గురు దత్త సాయి వృద్ధాశ్రమంలో మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు బుషిశ్వర్ రెడ్డి, కడెం జగన్, కడియం పద్మ, ఆకారపు రాంబాబు, వెంకన్న గౌడ్, సైదులు, జన్నపాల ప్రకాశం, బాబు, సతీష్, ఏసు, 9వ వార్డు సభ్యురాలు పరంగి శైలజ మధుతో పాటు పలువురు మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

భానుపురి/సూర్యాపేట



సూర్యాపేటకు చెందిన యర్రంశెట్టి ఉపేందర్ దంపతులకు పెరిక కుల సంఘం అండగా నిలిచింది. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో వారి కిరాణా దుకాణం పూర్తిగా కాలిపోయి తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యారు. పండుగ సమయంలో జరిగిన ఈ ఘటనతో కుటుంబం ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న పెరిక కుల సంఘం నాయకులు స్పందించి, బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ రూ.62,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో నష్టపోయిన ఉపేందర్ కుటుంబాన్ని ఆదుకోవడం అభినందనీయమన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించే అవకాశం ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రులు ఓటు నమోదు కావాలి

భానుపురి/సూర్యాపేట టౌన్



అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదితతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు, నమోదు ప్రక్రియలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఉమ్మడి ఖమ్మం--వరంగల్--నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతు తెలిపి, ఆయన విజయానికి కృషి చేయాలని పట్టభద్రులను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వార్డు కౌన్సిలర్లు నాగుల వాసు, పాలగాని కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సైదిరెడ్డి, ధర్మా నాయక్, వల్దాసు దేవేందర్, తండు శ్రీనివాస్, అరవింద రెడ్డి, లింగరాజు, పిల్లల వెంకన్న, జాకబ్, మేరెడ్డి ఉపేందర్, జోగం సైదులు, భూక్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

భానుపురి/ఆత్మకూర్



ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రికవరీలో ఉన్న వాహనాలు, కేసులకు సంబంధించిన సామగ్రిని పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను తనిఖీ చేయడంతో పాటు, వివిధ రకాల రికార్డులు, కేసు దస్త్రాలు, కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. పోలీస్ సిబ్బంది పనితీరు, సామర్థ్యం, శిక్షణ తదితర అంశాలపై సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి పౌరుడికి రక్షణ కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి అని పేర్కొన్నారు. కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నేరస్థులకు న్యాయస్థానాల్లో శిక్షలు పడేలా నాణ్యమైన ఆధారాలను సేకరించి దర్యాప్తు చేయాలని సూచించారు.

-నేరాల నియంత్రణకు నిరంతర గస్తీ, పటిష్టమైన నిఘా

పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను సమర్థవంతంగా అరికట్టాలని, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ గస్తీని ముమ్మరం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ స్థానిక పరిస్థితులు, సమస్యలు, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల నివారణతో పాటు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసులు సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, విశ్వాసం పెరుగుతాయని ఎస్పీ గారు పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆత్మకూరు ఎస్సై ఐలయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేద ఆర్యవైశ్యుల కొరకే శ్రీ వాసవి రక్షణ కవచం

భానుపురి /సూర్యాపేట టౌన్



పేద ఆర్యవైశ్యుల కొరకు శ్రీ వాసవి రక్షణ కవచం ఏర్పాటు చేసినట్లు శ్రీ వాసవి రక్షణ కవచం వ్యవస్థాపకులు బచ్చు పురుషోత్తం గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా ఆర్యవైశ్యుల నుండి ప్రతినెల 100 రూపాయలు సేకరించి ప్రతినెల ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి రూ. 10 వేల రూపాయల సహాయం చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు శ్రీ వాసవి రక్షణ కవచం లో స్వచ్ఛందంగా 180 మంది సభ్యులుగా భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. సూర్యాపేటకు చెందిన నీలా రాజ్యలక్ష్మి ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో తొంటి ఆపరేషన్ నిమిత్తం రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహకారం మొదటి నెల అందించినట్లు తెలిపారు.సుమారుగా 500 మంది సభ్యులుగా చేర్చి ప్రతినెల 50 వేల రూపాయలు 5 గురు పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించటమే దిశగా ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు.అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్యులను సహాయం చేసేందుకు శ్రీ వాసవి రక్షణ కవచం లో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సభ్యులుగా చేరి సహకరించాలన్నారు. ఆసక్తి గలవారు సెల్: 984802 2520 కు ఫోన్ పే చేయాలని తెలిపారు.